# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 12 | సంపుటి : 3 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | ఆదివారం | 13-4 -2025 | వెల : .రూ. 5.00



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.




## కాంగ్రెస్ పాలనతో ప్రజల జీవనంలో మార్పు

- ప్రజలకు చేయూతను ఇచ్చేలా పథకాల అమలు
- ట్వీట్ చేసిన సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 12( నీలగిరి ఎక్స్ ప్రెస్):** తెలంగాణలో పాలన మారిన కొద్ది నెలల లోపే, సామాన్య ప్రజల జీవనశైలిలో స్పష్టమైన మార్పు కనిపిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ట్వీట్ ద్వారా ప్రకటించారు. దేశంలో అత్యధిక ద్రవ్యోల్బణం ఉన్న రాష్ట్రంగా ఉన్న తెలంగాణ, ఇప్పుడు అత్యల్ప ద్రవ్యోల్బణం కలిగిన రాష్ట్రంగా మారడం ప్రజల ప్రభుత్వ విజయానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వ పాలనలో

-మిగతా 2 లో




## రాష్ట్రపతికి సుప్రీంకోర్టు డెడ్ లైన్

### 3 నెలల్లోగా బిల్లులు ఆమోదించాల్సిందే

**మంత్రిమండలి నిర్ణయాలు గవర్నర్ గౌరవించాలి**

**సుప్రీం తీర్పుతో 10 బిల్లులపై తమిళనాడు గెజిట్ విడుదల**

ఆలస్యం అయితే కారణాలు రాష్ట్రాలకు చెప్పాలి



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 12( నీలగిరి ఎక్స్ ప్రెస్):** రాష్ట్ర గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతికి నిర్దిష్ట టైమ్‌లైన్ విధిస్తూ సుప్రీంకోర్టు సంచలన తీర్పునిచ్చింది. గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతి 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాల్సిందేనని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. తమిళనాడుకు అసెంబ్లీ ఆమోదించిన 10 బిల్లులను రాష్ట్ర గవర్నర్ ఆర్ఎన్ రవి ఆపి ఉంచడంపై నాలుగు రోజుల క్రితం సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేంది. ఇది రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ ఆ బిల్లులకు క్లియరెన్స్ ఇచ్చింది. ఏదైనా బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం నిలిపి ఉంచాల్సి వస్తే గవర్నర్ తీసుకోవాల్సిన అత్యధిక గడువు నెలరోజులు మాత్రమేనని తీర్పు ఇచ్చింది.

-మిగతా 2 లో



## దేశంలో ఉగ్రదాడులు జరిగే చాన్స్

- రాణాను విచారిస్తున్న సమయంలో నిఘా వర్గాల హెచ్చరిక

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 12( నీలగిరి ఎక్స్ ప్రెస్):** : దేశంలో ఉగ్రదాడులు జరగొచ్చని నిఘా వర్గాలు హెచ్చరించాయి. ఈ మేరకు రైల్వేశాఖను అప్రమత్తం చేశాయి. డ్రోన్, ఐఈడీతో దాడులు జరగవచ్చని సూచించాయి. తాజాగా పశ్చిమ బెంగాల్‌లో హింస చెలరేగింది. రెండు చోట్ల రైల్వే

-మిగతా 2 లో



## ప్రైవేట్ వరం కాకుండా 400 ఎకరాలు కాపాడాం

- కంచె గచ్చిబౌలి భూములపై దుష్ప్రచారం
- విపక్ష పార్టీల తీరుపై మండిపడ్డ మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్, ఏప్రిల్ 12( నీలగిరి ఎక్స్ ప్రెస్):** ప్రైవేటు వరం కాబోతున్న 400 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం కాపాడిందని తెలంగాణ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. భూములపై కోర్టు లో కొట్లాడి వాటిని దక్కించుకున్న ఘనత ఈ ప్రభుత్వానిదని అన్నారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. ఈ భూములు ప్రభుత్వానివేనని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. సర్వోన్నత

-మిగతా 2 లో

## కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతికి బెదిరింపులు

- చంద్రకిరణ్‌పై ఫిర్యాదుతో పోలీస్ కేసు నమోదు



**హైదరాబాద్, ఏప్రిల్ 12( నీలగిరి ఎక్స్ ప్రెస్):** కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి దంపతులకు బెదిరింపులు వచ్చాయి. ఈ ఘటనపై బంజారాహిల్స్ పోలీసుస్టేషన్‌లో విజయశాంతి భర్త శ్రీనివాస ప్రసాద్ ఫిర్యాదు చేశారు. 4 ఏళ్ల క్రితం చంద్రకిరణ్‌రెడ్డి తమను సంప్రదించి, సోషల్ మీడియాలో కంటె-ట్ క్రియేటర్‌గా తనను తాను పరిచయం చేసుకున్నారని

-మిగతా 2 లో

## ప్రమాదంలోనే పాస్టర్ ప్రవీణ్ మృతి



- పాస్టర్ ప్రవీణ్ మృతిలో అనుమానాల్లేవు
- ప్రమాదంలోనే మరణించాడు
- ప్రయాణం మధ్యలో తరచూ మద్యం సేవించాడు
- వివరాలు వెల్లడించిన ఐజి అశోక్ కుమార్

**రాజమండ్రి, ఏప్రిల్ 12( నీలగిరి ఎక్స్ ప్రెస్):** పాస్టర్ ప్రవీణ్ మృతిపై వివిధ రకాలుగా దర్యాప్తు చేపట్టి అసలు విషయాలు గుర్తించామని, అతను కేవలం రోడ్డు ప్రమాదంలోనే మరణించాడని నిర్ధారణ అయ్యిందని ఐజీ అశోక్ కుమార్ తెలిపారు. ఈ కేసుకు సంబంధించి రాజమహేంద్రవరంలో ఆయన వివరాలు వెల్లడించారు.

-మిగతా 2 లో




## జమిలి ఎన్నికలతో దేశానికి మేలు

- ఎన్నికల ఖర్చు భారీగా తగ్గించుకోవచ్చు
- గతంలో ఒకే దఫాలో ఎన్నికలు జరిగాయి
- కేవలం రాజకీయ కోణంతోనే జమిలిపై వ్యతిరేకత
- రాజకీయాల్లో భాషను జాగ్రత్తగా వాడాలి
- తిరుపతిలో ఒకేదేశం-ఒకే ఎన్నిక సదస్సులో వెంకయ్య

**తిరుపతి, ఏప్రిల్ 12( నీలగిరి ఎక్స్ ప్రెస్):** జమిలి ఎన్నికల వల్ల ప్రాంతీయ పార్టీలకు ఇబ్బంది అనేది అపోహ అని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. ఒకప్పుడు ఎన్నికలన్నీ కలిసే జరిగాయన్న విషయం మరచి మాట్లాడుతున్నారని అన్నారు. కలసి ఎన్నికలు

-మిగతా 2 లో




## ఏపీలో ఇంటర్ ఫలితాలు విడుదల


- ప్రథమంలో 70..ద్వితీయలో 83శాతం ఉత్తీర్ణత
- ఫస్టియర్‌లో 85శాతం..సెకండియర్‌లో 93శాతంతో కృష్ణ ఫస్ట్
- 71శాతంతో ఇంటర్ ఫలితాల్లో బాలికదే పై చేయి
- సోషల్ మీడియా వేదికగా మంత్రి లోకేశ్ ఫలితాలు విడుదల

**అమరావతి, ఏప్రిల్ 12( నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఏపీ ఇంటర్ ఫలితాలను మంత్రి నారా లోకేశ్ విడుదల చేశారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 70 శాతం ఉత్తీర్ణత సాధించగా.. రెండో ఏడాదిలో 83 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఈ సందర్భంగా నారా లోకేశ్ మాట్లాడుతూ.. గత పదేళ్లలో అత్యధిక ఉత్తీర్ణత శాతం ఈ ఏడాది నమోదైందని పేర్కొన్నారు.

-మిగతా 2 లో

## డీజీటల్ పేమెంట్స్‌కు అంతరాయం


### సర్వర్ డౌన్‌తో ఇబ్బందులు




**హైదరాబాద్, ఏప్రిల్ 12( నీలగిరి ఎక్స్ ప్రెస్):** డిజిటల్ పేమెంట్ సర్వీసులకు అంతరయాం ఏర్పడింది. యునిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ సిస్టమ్ మొరాయించిన నేపథ్యంలో.. ఆన్‌లైన్ కస్టమర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పెట్రోల్ బంకులు, షాపింగ్ మాల్స్, హాస్పిటల్స్, హొటళ్ల వద్ద.. యూపీఐ పేమెంట్స్ నిలిచిపోయాయి. ఒకవేళ పేమెంట్ చేసినా..

-మిగతా 2 లో

## అమెరికా-చైనా దేశాల మధ్య సుంకాల యుద్ధం



- -బంగారం ధరలకు భారీగా రెక్కలు
- -ఐదుశాతానికి పడిపోయిన బంగారం కొనుగోళ్లు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 12( నీలగిరి ఎక్స్ ప్రెస్):** అమెరికా-చైనా దేశాల మధ్య సుంకాల యుద్ధం కొనసాగుతున్నది. ఈ క్రమంలో బంగారం ధరలు పతనమయ్యాయి. తాజాగా అంతర్జాతీయ మార్కెట్‌లో

-మిగతా 2 లో

# రాష్ట్రపతికి సుప్రీంకోర్టు డెడ్ లైన్

(మొదటి తరువాయి)

415 పేజీలతో కూడిన పూర్తి తీర్పును శుక్రవారం రాత్రి 10.54 గంటలకు సుప్రీంకోర్టు వెస్‌సైట్‌లో ఉంచారు. కాగా, గవర్నర్లు పంపే బిల్లుపై రాష్ట్రపతి మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ ఆర్ మహదేవన్‌లో కూడిన ధర్మాసం తాజాగా తీర్పునిచ్చింది. ఏదైనా జాప్యం జరిగితే రాష్ట్రపతి భవన్ అందుకు కారణాలను రాష్ట్రాలకు వివరించాలని, నిర్దేశిత గడువులోగా రాష్ట్రపతి నుంచి స్పందన లేకుండా రాష్ట్ర ప్రభుత్వాలు మాండమస్ రిట్ పిటిషన్ దాఖలు చేయవచ్చుని సుప్రీంకోర్టు సూచించింది. రాజ్యాంగంలోని 200వ అధికారణ ప్రకారం మంత్రిమండలి సలహా సూచనల మేరకు గవర్నర్లు తప్పనిసరిగా వ్యవహరించాల్సి ఉంటుందని, రెండోసారి సమర్పించిన బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం రిజర్వ్ చేసే అధికారం గవర్నర్లకు లేదని మార్చి 8న ఇచ్చిన తీర్పులో సుప్రీం ధర్మాసనం తెలిపింది. నిర్దిష గడువులోగా గవర్నర్ చర్య తీసుకోకుంటే గవర్నర్ చర్య జ్యుడిషియల్ స్క్రూటినీని ఎదుర్కోవలిసి వస్తుందని హెచ్చరించింది. కాగా, గవర్నర్ తొక్కిపెట్టిన 10 బిల్లులకు సుప్రీంకోర్టు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పది చట్టాలను నోటిఫై చేసింది. ఇందుకు సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చింది. రాష్ట్రపతి, గవర్నర్ ఆమోదం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం 10 చట్టాలను నోటిఫై చేయడం రాజ్యంగ చరిత్రలో ఇదే మొదటిసారి. శాసన సభ ఆమోదించిన బిల్లులను గవర్నర్ సమ్మతించకపోవడం, పునఃపరిశీలనకు కూడా పంపకపోవడంపై తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించగా, గవర్నర్ తీరును అత్యున్నత న్యాయస్థానం తప్పుపడుతూ ఆ 10 బిల్లులకు మార్చి 8న క్లియరెన్స్ ఇచ్చింది. ఈ క్రమంలో దేశ చరిత్రలో తొలిసారి రాష్ట్రపతి, గవర్నర్ అనుమతి లేకుండా 10 బిల్లులు ఆమోదం పొందాయి. తమిళనాడుకు చెందిన పెండింగ్ బిల్లులు ఆమోదించినట్లుగా ఇటీవల దేశ సర్వోన్నత న్యాయస్థానం సంచలన తీర్పు వెలువరించింది. తాజాగా తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రపతి, గవర్నర్ ఆమెదం లేకుండానే 10 చట్టాలను నోటిఫై చేసింది. ఈ మేరకు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. రాజ్యాంగ చరిత్రలో ఇలా జరగడం ఇదే తొలిసారి. అసెంబ్లీ ఆమోదం తెలిపిన బిల్లులను గవర్నర్ తన దగ్గరే ఉంచుకున్నారని.. దీనికి ఎలాంటి సమాధానం ఇవ్వలేదని ఆరోపిస్తూ స్టాలిన్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. వెనక్కి పంపిన బిల్లులను తిరిగి పంపితే.. రెండోసారి ఆమోదించి పంపినా ఆమోదం తెల్పలేదని పేర్కొంది. దీంతో సుప్రీం ధర్మాసనం.. ఆ బిల్లులు ఆమోదించినట్లుగా పేర్కొంది. ఈ సందర్భంగా గవర్నర్ తీరును తీవ్రంగా తప్పుపట్టింది. బిల్లులు ఆమోదించకుండా ఎందుకు తొక్కిపెట్టారని నిలదీసింది. సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు చరిత్రాత్మకమని తమిళనాడు సీఎం స్టాలిన్ అభివర్ణించిన సంగతి తెలిసిందే.

# కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతికి బెదిరింపులు

(మొదటి తరువాయి)

ఫిర్యాదులో పేర్కొన్నారు. విజయశాంతి వద్ద సోషల్‌మీడియా హ్యాండ్లర్‌గా అవకాశం ఇవ్వాలని కోరినట్లు వివరించారు. చంద్రకిరణ్‌రెడ్డి మాతో కలిసి పనిచేస్తూ తన సొంత వ్యాపారాన్ని బలపరుచుకున్నారు. స్వలాభం కోసం మా పేరును వాడుకున్నారు. అతని పనితీరు నచ్చకపోవడంతో చంద్రకిరణ్ సేవలను వినియోగించుకోలేదు. మేం భాజపాలో ఉన్నప్పుడు అతడితో పరిచయం ఏర్పడింది. ఆ పార్టీలో ఎదిగేందుకు చంద్రకిరణ్ మమ్మల్ని వాడుకున్నారు. భాజపాలో నుంచి బయటకు వచ్చాక అతడి నుంచి మెసేజ్ వచ్చింది. పెండింగ్‌లో ఉన్న నగదు చెల్లింపులు చేయగలరా అని అందులో ఉంది. ఈక్రమంలో మావద్ద బకాయిలు ఏమీ లేవని సమాధానమిచ్చాం. అయితే ఏప్రిల్ 6న చంద్రకిరణ్‌రెడ్డి బెదిరింపు సందేశం పంపాడు. బకాయిలు తీర్చకుంటే మీరు శత్రువులు అవుతారని మెసేజ్ చేశాడు. ఆమోదయోగ్యం కాని రీతిలో సందేశాలు ఉన్నాయి. చంద్రకిరణ్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని శ్రీనివాస ప్రసాద్ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈమేరకు వివిధ సెక్షన్ల కింద ఆయనపై కేసు నమోదు చేశారు. మీ ఇద్దరినీ చంపేస్తా - రోడ్డుకీడుస్తా అని కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి దంపతులను బెదిరిస్తున్న వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులకు విజయశాంతి దంపతులు ఇచ్చిన ఫిర్యాదుతో ఈ విషయం వెలుగుచూసింది. అయితే చంద్రశేఖర్ పనితీరు నచ్చకపోవడం, సరైన ఫలితాలు రాకపోవడంతో శ్రీనివాస ప్రసాద్ అతడిని ఆఫీసు నుంచి పంపించేశారు. కొన్నాళ్లు సైలెంట్‌గా ఉన్న చంద్రశేఖర్.. ఇటీవల శ్రీనివాస్ ప్రసాద్‌కు మెసేజ్ చేశాడు. డబ్బులు ఎప్పుడిస్తారంటూ నిలదీశాడు. కాంట్రాక్ట్ కుదుర్చుకోకుండానే డబ్బులు ఎలా ఇస్తామని ఆయన అడగ్గా అసభ్యంగా దూషించాడు. ఏదైనా ఉంటే ఆఫీసుకి వచ్చిన మాట్లాడాలని ఆయన చెప్పగా తాను రానని చెప్పాడు. మరోవైపు ... తనకు డబ్బులు ఇవ్వాలంటూ విజయశాంతి భర్తకు చంద్రశేఖర్ మెసేజ్‌లు, మెయిల్స్ పంపుతూ వేధించసాగాడు. వాటికి శ్రీనివాస్ స్పందించకపోవడంతో.. చివరికి డబ్బులు ఇవ్వకపోతే నిన్ను, నీ భార్య విజయశాంతిని రోడ్డు మీదికి ఈడుస్తా.. ఇద్దరినీ చంపేస్తానంటూ చంద్రశేఖర్ బెదిరింపులకు దిగాడు. దీంతో విసిగిపోయిన విజయశాంతి దంపతులు బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు పోలీసులు చంద్రశేఖర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ప్రమాదంలోనే పాస్టర్ ప్రవీణ్ మృతి

(మొదటి తరువాయి)

ఆయన హైదరాబాద్, కోదాడ, ఏలూరులో మద్యం దుకాణాలకు వెళ్లారు. దారిలో ఆయనకు 3 సార్లు చిన్న చిన్న ప్రమాదాలు జరిగాయని వివరించారు. కీసర టోల్‌ప్లాజా వద్ద ఆయన అదుపుతప్పి కింద పడిపోయారు. సాయం చేసేందుకు అంబులెన్స్, వైద్య సిబ్బంది వెళ్లారు. రామవరప్పాడు జంక్షన్ వద్ద ప్రవీణ్ పరిస్థితిని ఆటో డ్రైవర్ చూశారు. ట్రాఫిక్ ఎస్సై సూచనతో పార్కులో రెండు గంటలు నిద్రపోయారు. కండిషన్ బాగోలేదు, వెళ్లవద్దని చెప్పినా ఆయన వినలేదు. హెడ్‌లైట్ పగిలిపోవడంతో రైట్‌సైడ్ బ్లింకర్ వేసుకునే ప్రయాణించారు. ఏలూరులో ఆయన మద్యం కొనుగోలు చేశారు. మద్యం దుకాణానికి వచ్చినప్పటికే ప్రవీణ్ కళ్లజోడు పగిలిపోయి ఉంది. కొంతమూరు పైవంతెనపై కూడా ఆయన వేగంగా వెళ్లారు. ప్రమాదం జరిగిన స్థలంలో బుల్లెట్ వాహనం రోడ్డు పక్కకు దూసుకుపోయింది. ఆయన బుల్లెట్‌ను ఏ వాహనం కూడా ఢీకొనలేదు. బైక్‌కు, పక్కన వెళ్తున్న కారుకు చాలా గ్యాప్ ఉంది. ప్రమాద స్థలంలో రోడ్డు పనులు జరుగుతున్నాయి. కంకర రాళ్లు ఉన్నాయి. బుల్లెట్ పైకి ఎగిరి పాస్టర్ ప్రవీణ్‌పై పడిందని ఫోరెన్సిక్ నివేదిక చెప్పింది. ప్రమాదం జరిగినప్పుడు బండి ఫోర్త్‌గేర్‌లో ఉంది. ఇతర వాహనాలను ఢీకొనలేదని ఫోరెన్సిక్ నిపుణులు స్పష్టం చేశారని ఐజీ అశోక్ కుమార్ తెలిపారు. పాస్టర్ పగడాల ప్రవీణ్ కేసుపై ఐజీ అశోక్ కుమార్, ఎస్పీ నర్సింహ కిషోర్‌లు శనివారం నాడు మీడియా సమావేశం ఏర్పాటు చేసి కీలక విషయాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఐజీ అశోక్ కుమార్ మాట్లాడుతూ.. పాస్టర్ పగడాల ప్రవీణ్ గతనెల 24వ తేదీన మృతిచెందారని అన్నారు. టెక్నాలజీని ఉపయోగించుకొని ఈ కేసు దర్యాప్తు చేశామని చెప్పారు. 26వ తేదీన డాక్టర్లు పోస్టుమార్టం చేశారని అన్నారు. హైదరాబాద్ ఫోరెనిక్స్ ల్యాబోరేటరీకి పంపామని తెలిపారు. పాస్టర్ ప్రవీణ్ హైదరాబాద్ నుంచి బయలుదేరి రాజమండ్రి వచ్చే వరకు సీసీ పుటేజ్ సేకరించామని అన్నారు. ఆయన ఫోన్‌లో మాట్లాడిన వారందరినీ విచారణ చేశామన్నారు. ప్రవీణ్ ఫోన్ పే చేసిన వివరాలు సేకరించామని చెప్పారు. ఆయన కుటుంబ సభ్యులను విచారణ చేశామని తెలిపారు. ప్రవీణ్ దారిలో వెళుండగా పలువురితో మాట్లాడారు. పలువురు సాక్షులను ప్రశ్నించి సమాచారం రాబట్టాం. సీసీటీవీ ఫుటేజ్ పరిశీలించాం. ప్రవీణ్ మృతిపై ఆయన కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేయలేదు. సోషల్ మీడియాలో మాట్లాడిన వారు ఎలాంటి ఆధారాలూ ఇవ్వలేదు. పోలీసుల దర్యాప్తుపై నమ్మకం ఉందని ప్రవీణ్ కుటుంబ సభ్యులు చెప్పారు. సోషల్ మీడియాలో చెప్పినవన్నీ నిరాధార ఆరోపణలే. ప్రవీణ్ దారిలో ఆరుసార్లు యూపీఐ పేమెంట్లు చేశారు. ఆయన శరీరంలో మద్యం ఆనవాళ్లు ఉన్నాయని ఎఫ్ఎస్ఎల్ నివేదిక చెప్పిందని ఐజి వివరించారు.

# ఏపీలో ఇంటర్ ఫలితాలు విడుదల

(మొదటి తరువాయి)

పభుత్వ, ఎయిడెడ్ కాలేజీల్లో మంచి ఫలితాలు వచ్చాయన్నారు. ఇంటర్‌లో మంచి ఫలితాలు వచ్చేందుకు అధ్యాపకులు, సిబ్బంది కృషి చేశారని కొనియాడారు. ఇంటర్ తొలి ఏడాది ఫలితాల్లో 85 శాతం ఉత్తీర్ణతతో కృష్ణా జిల్లాకు అగ్రస్థానం దక్కింది. రెండో ఏడాది ఫలితాల్లో 93 శాతం ఉత్తీర్ణతతో కృష్ణా జిల్లాకు ప్రథమ స్థానం లభించింది. తొలి ఏడాది ఫలితాల్లో 54 శాతం ఉత్తీర్ణతతో చిత్తూరు జిల్లాకు చివరి స్థానం వచ్చింది. రెండో ఏడాది ఫలితాల్లో 73 శాతం ఉత్తీర్ణతతో అల్లూరి జిల్లా ఆఖరి స్థానంలో నిలిచింది. ఇంటర్ ఫస్ట్, సెకండియర్ ఫలితాలను ఒకేసారి రిలీజ్ అయ్యాయి. ఈ పరీక్షల్లో పదేళ్లలో కంటే అత్యధిక శాతం ఉత్తీర్ణత నమోదు అయ్యింది. శనివారం ఉదయం సోషల్ మీడియా ఎక్స్ వేదికగా మంత్రి నారా లోకేష్ ఏపీ ఇంటర్ ఫలితాలను విడుదల చేశారు. ఈసారి అత్యధికంగా పాస్ పర్సంటేజ్ నమోదు అవడం పట్ల మంత్రి హర్షం వ్యక్తం చేశారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో 70 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా.. రెండో సంవత్సరంలో 83 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత పొందారు. ప్రతీఏడు లాగే ఈ ఏడాది కూడా ఇంటర్ ఫలితాల్లో బాలికదే పై చేయిగా నిలిచింది. ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో బాలికలు 71 శాతం ఉత్తీర్ణత సాధించగా.. బాలురు 64 శాతం ఉత్తీర్ణత పొందారు. అలాగే ఇంటర్ సెకండ్ ఇయర్‌లో 81 శాతంతో బాలికలు ఉత్తీర్ణత పొందగా.. బాలురు 75 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇదిలా ఉండగా.. ఇంటర్ పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థుల కోసం ఇంటర్మీడియట్ బోర్డు కీలక సమాచారం ఇచ్చింది. ఈ పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులు సప్లిమెంటరీ పరీక్షలు రాయాల్సి ఉంటుంది. ఈ క్రమంలో ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలపై ఇంటర్ బోర్డు అధికారులు ముఖ్య ప్రకటన చేశారు. మే 12 నుంచి ఏపీ ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణ జరుగనుంది. మే 12 నుంచి 20 వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. ఫెయిల్ అయిన విద్యార్థులు ఏప్రిల్ 15 వరకు సప్లెమెంటరీ పరీక్షల కోసం ఫీజు చెల్లించాల్సిందిగా బోర్డు తెలిపింది. ఏప్రిల్ 22 వరకు చివరి తేదీగా ప్రకటించింది. అలాగే సప్లిమెంటరీ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, అలాగే మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు జరుగనున్నాయి. ఫెయిల్ అయిన విద్యార్థులు ఎలాంటి ఆందోళన పడకుండా.. సప్లిమెంటరీ పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించాలని అధికారులు కోరుతున్నారు.

# జమిలి ఎన్నికలతో దేశానికి మేలు

(మొదటి తరువాయి)

జరగడం దేశానికి మంచిదన్నారు. తిరుపతిలో 'ఒకే దేశం- ఒకే ఎన్నిక' అంశంపై నిర్వహించిన మేధావుల సదస్సులో ఆయన మాట్లాడారు. సాంకేతికత సాయంతో జమిలి ఎన్నికలు జరపడం కష్టం కాదని చెప్పారు. కొన్ని పార్టీలు దీన్ని వ్యతిరేకించడంలో రాజకీయ కోణం తప్ప మరేమీ లేదని పేర్కొన్నారు. జమిలి ద్వారా ఎన్నికల ఖర్చు ఆదా అవుతుందన్నారు. అధికారం పోతే కొన్ని పార్టీలు తట్టుకోలేకపోతున్నాయని, సంయమనం కోల్పోతున్నాయని ఎద్దేవా చేశారు. పార్టీ ఫిరాయింపులు ప్రజాస్వామ్యానికి చేటు అని పేర్కొన్నారు. పార్టీ మారే నేతలు పదవికి రాజీనామా చేయాలనే నిబంధన రావాలని వెంకయ్యనాయుడు సూచించారు. అలాగే రాజకీయనేతలు సంయమనంతో మాట్లాడాలని, నిందలు, అసభ్య పదజాలం ఉపయోగించే సంస్కృతి మంచిది కాదన్నారు. గత ఎన్నికలలో బూతులు మాట్లాడిన నేతలు అందరూ ఓడిపోయారు.. వారు ఎవరో మీకే తెలుసు అంటూ సెటైర్లు వేశారు. అసెంబ్లీలో అభివృద్ధి, సిద్ధాంతాలు, సమస్యలపై చర్చల కంటే నేతల బూతులు ఎక్కువయ్యాయి.. అసెంబ్లీలో బట్టలు చించుకుని కొట్టుకునే పరిస్థితికి తెచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు.. ఇంట్లో ఉండే అమ్మను, భార్యను తమ నేతలతో బూతులు తిట్టించి కొందరు రాక్షసానందం పొందారన్న ఆయన.. నువ్వే నా.. మేం అంతే అంటూ మరికొద్దిమంది బూతులు మాట్లాడుతున్నారని అన్నారు. గత ఎన్నికలలో భూతులు మాట్లాడిన నేతలు అందరూ ఓడిపోయారు.. వారు ఎవరో మీకే తెలుసు.. ప్రజలు అందరూ ఆ నేతల బూతులు వినలేక.. పోలింగ్ బూత్‌లోకి వెళ్లి ఓటు వేసి ఓడించారు.. బూతులు కంటే పోలింగ్ భూత్ గొప్పది.. బలమైనది అని పేర్కొన్నారు.

# కాంగ్రెస్ పాలనతో ప్రజల జీవనంలో మార్పు

(మొదటి తరువాయి)

ప్రజలు తీవ్రంగా ద్రవ్యోల్బణ భారం ఎదుర్కొనాల్సి వచ్చిందని, ముఖ్యంగా నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకిన సందర్భాలు తరచూ చూశామని గుర్తు చేశారు. అయితే ప్రస్తుతం కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత, సాధారణ ప్రజానీకాన్ని కేంద్రీకరించి అమలు చేస్తున్న విధానాలు తక్షణ ఉపశమనం కలిగించాయన్నారు. సీఎం రేవంత్ రెడ్డిపేర్కొన్న పలు కీలక కార్యక్రమాలు ఇప్పటికే అమల్లో ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం ద్వారా వారి ఆర్థిక భారం తగ్గించడం సాధ్యమైంది. గ్యాస్ సిలిండర్ ధరలు దేశవ్యాప్తంగా పెరుగుతున్న సమయంలో, తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వినూత్నంగా నిలిచింది. ఇళ్లకు ఉచితంగా 200 యూనిట్ల వరకు విద్యుత్ ఇవ్వడం ద్వారా మధ్య తరగతి మరియు పేద కుటుంబాలకు భారం తగ్గింది. ఆరోగ్య సంరక్షణలో అద్భుతమైన పరిష్కారంగా, సామాన్య ప్రజలకు వైద్య ఖర్చులను భరించే అవకాశం. ఇప్పటికే ఉన్న రేషన్ సౌకర్యాన్ని మరింత మెరుగుపరిచి, అధిక నాణ్యత కలిగిన బియ్యాన్ని ఉచితంగా అందించడం ద్వారా పోషకాహార భద్రతను పెంచారు. సీఎం రేవంత్ రెడ్డి ఈ టీవట్ చివర్లో, 'ఇది మార్పు..!! ఇది ప్రజల ప్రభుత్వం..!!' అంటూ తన ప్రభుత్వ తీరును గర్వంగా ప్రకటించారు. ప్రజల ఆకాంక్షలకు తగ్గ విధంగా చర్యలు తీసుకుంటామని, ఇది సరళమైన హామీ కాదని - అమలులోనే చూపిస్తున్నామని తెలిపారు.

# దేశంలో ఉగ్రదాడులు జరిగే చాన్స్

(మొదటి తరువాయి)

స్టేషన్‌లోకి చొరబడి రైల్వే ఆస్తులను ధ్వంసం చేశారు. వక్ఫ్ చట్టం వ్యతిరేకంగా అల్లర్లు సృష్టిస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నా.. దీని వెనుక కుట్ర దాగి ఉన్నట్లు-గా గవర్నర్ ఆనంద్ బోస్ అనుమానం వ్యక్తం చేశారు. దీంతో ఇప్పటికే పోలీసులను, రాష్ట్ర ప్రభుత్వాన్ని అలర్ట్ చేశారు. ఉగ్రవాదులు నదీమార్గాల ద్వారా దేశంలోకి చొరబడ వచ్చని నిఘా వర్గాలు తెలిపాయి. ముంబై దాడుల నిందితుడు తహవూర్ రాణాను అమెరికా నుంచి ఢిల్లీకి తీసుకొచ్చాక.. నిఘా వర్గాలు హెచ్చరిక చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇప్పటికే జమ్మూకాశ్మీర్‌లోని బోర్డర్‌లో ఉగ్రవాదులు చొరబాటుకు ప్రయత్నించగా.. ఇద్దరు ఉగ్రవాదులను మట్టుబెట్టారు. ఈ ఘటనలో ఒక సైనికుడు కూడా అమరుడయ్యాడు. నదీమార్గాల్లో తీవ్రవాదులు చొరబడవచ్చని చెప్పాయి. ముంబయి ఉగ్రదాడి కీలక కుట్రదారు తహవ్వుర్ రాణాను అమెరికా నుంచి భారత్‌కు తీసుకువచ్చి విచారిస్తోన్న తరుణంలో ఈ అలర్ట్ రావడం గమనార్హం. 2008 నవంబర్ 26న 10మంది పాకిస్థానీ ఉగ్రవాదులు సముద్రమార్గం ద్వారా ముంబయికి చేరుకొని.. సీఎస్ఎంటీ, ఒబెరాయ్ ట్రైడెంట్, తాజ్ హోటల్ తదితర ప్రాంతాల్లో దాడులకు పాల్పడ్డారు. నవంబర్ 29 వరకు మారణహోమం కొనసాగింది. ఈ ఘటనల్లో 18 మంది భద్రతా సిబ్బంది సహా 166 మంది ప్రాణాలు కోల్పోగా, అనేకమంది గాయపడ్డారు. అప్పటి యాంటీ- టె-ర్రరిజం స్క్వాడ్ (ఏటీ-ఎస్) చీఫ్ హేమంత్ కర్కరే, ఆర్మీ మేజర్ సందీప్ ఉన్నికృష్ణన్, ముంబయి అదనపు పోలీస్ కమిషనర్ అశోక్ కామ్టే, సీనియర్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ విజయ్ సలాస్కర్‌లు అమరుల య్యారు. రాణా పాకిస్థాన్‌కు చెందిన కెనడా జాతీయుడు. ముంబయి దాడుల్లో కీలక సూత్రధారి.

## ప్రైవేట్ వరం కాకుండా 400 ఎకరాలు కాపాడాం

(మొదటి తరువాయి)

న్యాయస్థానం స్పష్టంగా చెప్పినప్పటికీ కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఏఐ వీడియోలు సృష్టించి తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సామాజిక మాధ్యమాల్లో ఫేక్ వీడియోలు వైరల్ చేసి దుష్ప్రచారం చేశారు. హెచ్‌సీయూ భూములు, పరిసరాల్లో ఏనుగులు ఉన్నాయా? విద్యార్థులను ప్రభావితం చేసి ప్రభుత్వ పనులను అడ్డుకోవాలని చూస్తున్నారు. హైదరాబాద్‌కు పెట్టుబడులు, ఉద్యోగాలు రావొద్దని కుట్ర చేస్తున్నారు. సెబీ నిబంధనలకు అనుగుణంగానే బాండ్ల జారీ ప్రక్రియ ఉంటుంది. ఐసీఐసీఐ నుంచి మేం ఎలాంటి లోన్లు తీసుకోలేదు. కంచ గచ్చిబౌలి భూములపై ఎలాంటి వివాదాలు లేవు. రాష్ట్ర ప్రజల సంక్షేమ కార్యక్రమాల కోసమే నిధులు సేకరిస్తున్నాం అని శ్రీధర్‌బాబు తెలిపారు. ఇదిలావుంటే కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ చేసిన ఆరోపణలను భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి ఖండించారు.

# డీజీటల్ పేమెంట్స్‌కు అంతరాయం

(మొదటి తరువాయి)

ఎర్రర్ అని లేదా పెండింగ్ అని చూపించాయి. దేశవ్యాప్తంగా యూపీఐ సమస్యలు వచ్చినట్లు- సోషల్ మీడియా యూజర్ల ద్వారా తెలిసింది. డౌన్‌డిటెక్టర్ వెబ్‌సైట్ ద్వారా యూఐపీ పేమెంట్ సమస్యలు వెల్లడయ్యాయి. ఆ వెబ్‌సైట్ ప్రకారం ఈరోజు మధ్యాహ్నం వేళ పేమెంట్స్ సమస్యలు తీవ్రంగా వచ్చినట్లు- తెలుస్తోంది. పేమెంట్స్ చేయడంలో సుమారు 66 శాతం మంది ఇబ్బందులు ఎదుర్కొన్నారు. 34 శాతం మందికి ఫండ్స్ ట్రాన్స్‌ఫర్ చేయడం కష్టంగా మారింది. చాలా వరకు బ్యాంకులు, యాప్‌ల్లో ఈ సమస్య తలెత్తింది. అయితే ఏ కారణం చేత .. యూపీఐ పేమెంట్స్ నిలిచిపోయాయో ఇంత వరకు స్పష్టం కాలేదు. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కానీ దిగ్గజ యూపీఐ ఎ÷-లాట్‌ఫామ్స్ కానీ దీనిపై వివరణ ఇవ్వలేదు.

## అమెరికా-చైనా దేశాల మధ్య సుంకాల యుద్ధం

(మొదటి తరువాయి)

3200 డాలర్లకు చేరింది. ఈ ప్రభావం భారతీయ మార్కెట్లపై సైతం కనిపిస్తున్నది. ముంబయిలో 24 క్యారెట్ల బంగారం శనివారం మధ్యాహ్నం వరకు పది గ్రాములకు రూ.96,600కి చేరగా.. 22 క్యారెట్స్ గోల్డ్ రూ.87,460 వద్ద కొనసాగింది. శుక్రవారంతో పోలిస్తే బంగారం ధర రూ.2వేల వరకు పెరిగిందని మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు. బంగారం రికార్డు స్థాయి ధర రూ.లక్ష మార్క్‌ని చేరుకునేందుకు కేవలం రూ.4,500 దూరంలో ఉన్నది. ఈ క్రమంలో జవేరి బజార్‌లో రీసైకిల్ చేసిన బంగారం అమ్మకాలు, కొనుగోళ్లు పెరిగాయి. బంగారం ధర రికార్డు స్థాయిలో ఉండడంతో ప్రస్తుతానికి ఆభరణాల కొనుగోళ్లు జరగడం లేదని వ్యాపారులు చెప్పారు. పెళ్లిళ్ల సీజన్ కారణంగా 80శాతం మంది వినియోగదారులు రీసైకిల్ చేసిన బంగారాన్ని అంటే.. పాత ఆభరణాలను కొత్తగా తయారు చేయించుకుంటున్నారని చెప్పారు. పాత బంగారాన్ని అమ్మి దాని స్థానంలో కొత్త ఆభరణాలను కొనుగోలు చేస్తున్నట్లు- చెప్పారు. కష్టమర్లు బంగారు నాణేలు, గతంలో కొనుగోలు చేసిన బంగారాన్ని విక్రయిస్తూ ఆభరణాలుగా మార్చుకుంటున్నారన్నారు. ఇంత ఎక్కువ ధరలు ఉన్నా.. 5శాతం వరకు కొత్త కొనుగోళ్లు జరుగుతున్నాయన్నారు.

## తెలుగు పంచాంగం 13/4/2025,ఆదివారం



సూర్యోదయం -సూర్యాస్తమయం
సూర్యోదయం: ఉదయం 6:05
సూర్యాస్తమయం: సాయంత్రం 6:28
తిథి:
పాడ్యమి (కృష్ణ ప్రథమా): ఉదయం 5:52 నుండి రేపు ఉదయం 8:25 వరకు
నక్షత్రం:
చిత్తా: సా. 6:07 వరకు
స్వాతి: సా. 6:07 నుండి రేపు రా. 12:13 వరకు
అశుభ సమయాలు (దోషకాలాలు):
రాహుకాలం: సా. 4:55 - 6:28
యమగండం: మ. 12:16 - 1:49
గుళికకాలం: మ. 3:22 - 4:55
దుర్ముహూర్తం: సా. 4:49 - 5:38
వర్జ్యం: రా. 3:28 - 5:16
శుభ సమయాలు (శుభముహూర్తాలు):
అభిజిత్ ముహూర్తం: మ. 11:51 - 12:41
అమృతకాలం: మ. 1:58 - 3:46
బ్రహ్మముహూర్తం: ఉ. 4:28 - 5:16

# ప్రతి ఒక్కరూ ప్రణాళికతో ఫలితాలు సాధించాలి

**-ఎం వి ఎస్ ఆర్ చైర్మన్ విజయ్ మోహన్ రావు**



**వనపర్తి,ఏప్రిల్ 12( నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ప్రతి ఒక్క విద్యార్థి తన విద్యార్థి దశలోనే తన కెరియర్ పై ఒక ప్రణాళికతో ముందుకు వెళ్లాలని ఎస్వీఎంఆర్ డిగ్రీ కళాశాల చైర్మన్ విజయ్ మోహన్ రావు అన్నారు. ఈరోజు వాపర్తి పట్టణంలోని మారంబాలేశ్వరయ్య గార్డెన్లో ఎస్వీఎంఆర్ డిగ్రీ కళాశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థులు ఇపుడు వున్న పోటీ ప్రపంచం లో విజయం సాదించాలంటే కమ్యూనికేషన్ స్కిల్స్ పై దృష్టి పెట్టాలని, అందరు ఉన్నత స్థాయికి చేరుకోవాలని అదేవిధంగా తల్లి తండ్రులను గౌరవించాలని తెలియజేసారు. కళాశాల ప్రిన్సిపాల్ నాగరాజు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షన, హార్డవర్క్ తో చదివితే అతి చిన్న వయసులోనే ఉద్యోగం సంపాదించవచ్చును ముఖ్యంగా ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు బాగా చదువుకొని కళాశాల కు మీ తలితండ్రులకు మంచి పేరు తీస్కొరవాలని కోరారు. ఇట్టి ఈ కార్యక్రమం లో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని వివిధ సంస్కృతిక కార్యక్రలలో పాల్గొని అలరించారు అదేవిదంగా వార్షికోత్సవం లో భాగంగా నిర్వహించిన ఆటల పోటీలలో గెలపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు..ఈ కార్యక్రమం లో కళాశాల డైరెక్టర్స్ చందపాషా, చెంద్రమౌళి, రవి కిరణ్ ,వారణసి కల్పన, కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ తెలియజేసారు.

# గిరబోయినగూడెంలో సన్న బియ్యం పంపిణీ



**ముటకొండురు,ఏప్రిల్ 12( నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం కార్యక్రమాన్ని గిరబోయిన గూడెం గ్రామ పంచాయతీలో శనివారం ప్రారంభించారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కొంతమోహన్ రెడ్డి, మోటకొండూరు మాజీ వార్డు సభ్యులు గిరబోయిన మల్కయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గిరిబోయిన నరసింహ, డీలర్ మైసయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు బోలో మహేందర్, ఇట్టబోయిన చిన్నాలు, గిరబోయిన సుదర్శన్, లింగాల పాండు, జనగల శ్రీను, బైక్ హుస్సేన్, బోళ్ల మల్లయ్య, గిరబోయిన నరసయ్య, పాల్గొన్నారు.

# కడ్తాల్ సీఐ గా భాధ్యతలు చేపట్టిన చందా గంగాధర్

**- సిఐ శివప్రసాద్ కు ఘన సన్మానం,**



**కడ్తాల్,ఏప్రిల్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కడ్తాల్ నూతన సిఐ గా చందా గంగాధర్ శనివారం బాధ్యతలు స్వీకరించారు.సాధారణ బదిలీపై వెళ్తున్న సిఐ శివప్రసాద్ ను పోలీసు సిబ్బంది శాలువా కప్పి సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు,18 నెలల పాటు కడ్తాల్ మండల ప్రజలకు సేవలందించిన సీఐ శివప్రసాద్ అంకితభావంతో విధులు నిర్వహిస్తూ,ప్రజా శాంతి కోసం ప్రతినిత్యం శ్రమిస్తూ మండల ప్రజల మన్ననలు పొందిన అధికారిగా గుర్తింపు తెచ్చుకొని,ప్రజా సమస్యలు పరిష్కారానికై తనదైన శైలిలో సమస్యలు పరిష్కరిస్తూ అందరికీ అందుబాటులో ఉండేవారన్నారు,ఈ కార్యక్రమంలో ఎస్సైలు వరప్రసాద్,చంద్రశేఖర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కడ్తాల్ హనుమాన్ దేవాలయంలో డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా ప్రత్యేక పూజలు..

**-కడ్తాల్ పట్టణంలో హనుమాన్ శోభాయాత్రకు భారీగా తరలివచ్చిన భక్తులు యువకులు**
**-హైదరాబాద్ - శ్రీశైలం రహదారి గుండా పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ**
**-హనుమాన్ నామస్మరణతో మారుమోగిన కడ్తాల పట్టణం**



**కడ్తాల్,ఏప్రిల్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
హనుమాన్ జయంతి వేడుకలను పురస్కరించుకొని శనివారం కడ్తాల్ మండల కేంద్రంలోని బూనీల లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం ఆవరణలో ఉన్న హనుమాన్ దేవాలయంలో ముఖ్యఅతిథిగా డిసిసిబి డైరెక్టర్, ఆమనగల్ సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా భక్త బృందంతో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా హనుమంతునికి ఆంజనేయ స్వామి భక్త బృందం చేత ప్రత్యేక అభిషేకాలు ఆకు పూజ, అష్ట స్తోత్ర నామం, వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కడ్తాల మండల కేంద్రంలోని పురవీధుల గుండా హైదరాబాద్ హ శ్రీశైలం జాతీయ రహదారి గుండా పెద్ద ఎత్తున శోభయాత్ర నిర్వహించి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గంప వెంకటేష్ గుప్తా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం చైత్ర మాసంలోని శుక్ల పక్ష పౌర్ణమి రోజున నిర్వహించే హనుమాన్ జయంతి ఈ సారి(2025) ఏప్రిల్ 12, శనివారం నాడు వచ్చింది. ఈ పవిత్రమైన రోజు హిందువులు, హనుమాన్ భక్తులంతా అత్యంత భక్తిశ్రద్ధలతో మారుతిని పూజించి ప్రత్యేకమైన ఉపవాసాలు ఉంటారు. హనుమాన్ చాలీసా పఠించడంతో పాటు రామనామ జపం చేస్తారు. అయితే, హనుమాన్ జయంతి వేళ ఇలా పూజ చేస్తే స్వామి అనుగ్రహంతో సంవత్సరమంతా విశేషమైన ఫలితాలు సిద్ధిస్తాయని నమ్మకం.. హనుమాన్ జయంతి రోజు ప్రత్యేక పూజలు చేస్తే ముఖ్యంగా శత్రు బాధలు, ఆర్థిక, ఆరోగ్య సమస్యలు తొలగిపోయి ఉద్యోగ, వ్యాపారాల్లో మంచి అభివృద్ధిని సాధిస్తారని నమ్మకం.. ఈ కార్యక్రమంలో హనుమాన్ యూత్ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ చేగురి వెంకటేష్, మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ, స్థానిక బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి నాయకులు నరేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, యూత్ వింగ్ అధ్యక్షుడు కొప్పు కృష్ణ, కంబాలపల్లి అంజి, మహేష్, శ్రీకాంత్, జగదీష్ గౌడ్, అమృతం, పాండు, మహేష్ గౌడ్, రఘు, రాము, మాజీ వార్డు సభ్యులు రామచంద్రనాయక్, మాల మల్లేష్, సత్యం, బీసీ సంఘం అధ్యక్షుడు పిప్పళ్ళ వెంకటేష్, గాజుల వెంకటేష్, దో నాదుల మహేష్, రవీందర్ రెడ్డి, పాండు, సంతోష్, దేవేందర్ గౌడ్, నాని, మహేష్ గౌడ్, టిల్లు, జగదీష్, తరుణ్, భగీరథ, మన్యా నాయక్, శ్రీశైలం గౌడ్, సాయి లాల్, రాందాస్, మహేష్, నరేష్, ధర్మేన్, చింటూ, సిద్దు, రవి, శేఖర్, శ్రీను, విక్రం, సూర్య, ఆంజనేయ స్వామి భక్త బృందం సభ్యులు పాల్గొన్నారు.

# బైంసా పట్టణంలో కన్నుల పండుగగా హనుమాన్ జయంతి వేడుక





**ఏప్రిల్ 12 బైంసా ప్రతినిధి**
బైంసా పట్టణంలో ఆయా కాలనీలో హనుమాన్ జయంతి నీ కన్నుల పండుగ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు, ఆయా కాలనీలోని హనుమాన్ ఆలయాలను రంగుల దీపాలతో అలంకరించి ఉదయం వేళ ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఆయా ఆలయాల్లో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు, ఈ సందర్భంగా వివిధ కాలనీలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ పాల్గొన్నారు,

# అంగరంగ వైభవంగా వెంకటేశ్వర స్వామి రథోత్సవం





**హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.**
షాద్ నగర్, ఏప్రిల్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్): రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఫరూఖ్ నగర్ వెంకటేశ్వర స్వామి దేవాలయం బ్రహ్మోత్సవాల సందర్భంగా చివరి రోజు రథోత్సవ కార్యక్రమానికి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, హాజరయ్యారు,అనంతరం పుర విధుల గూడ రథోత్సవ కార్యక్రమాని నిర్వహించారు,ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు, బిజెపి నాయకులు అందే బాబయ్య, కొంకళ్ళ చెన్నయ్య, అగ్గనూర్ బస్వం,రఘు నాయక్,విజయ్ కుమార్ రెడ్డి,అందే మోహన్ ముదిరాజ్,బాలరాజు గౌడ్, మురళీమోహన్(అప్పి),ప్రకాష్ గౌడ్,మాధవులు పెంటయ్య,ప్రతాప్ రెడ్డి,పలబట్ల బాలరాజు,కిషోర్, సాయిశ్వర్ రెడ్డి,భూపాల్, గోపాల్,గంగమోని సత్తయ్య,దామోదర్ రెడ్డి తేజ,హరి గౌడ్,ప్రదీప్, శ్రీకాంత్, ప్రదీప్ కుమార్,లడ్డు, తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు గ్రామంలో గావ్ ఛలో అభియాన్ కార్యక్రమం

**కొత్తూరు, ఏప్రిల్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కొత్తూరు మండలంలోని గూడూరు గ్రామంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో గావ్ ఛలో బస్తీ ఛలో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువ మోర్చా స్టేట్ సెక్రటరీ ప్యాట్ అశోక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బీజేపీ కార్యకర్తలతో కలిసి గ్రామంలోని రేషన్ షాప్, బస్తీ దవాఖానను సందర్శించి, కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా శ్రీ వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో పేద ప్రజలకు 5 కిలోల ఉచిత బియ్యం అందించడం, సీసీ రోడ్లు, వీధి దీపాలు, అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టిక ఆహారం అందించడం వంటి పథకాలు గ్రామాల అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతున్నాయని



వివరించారు. పిఎం కిసాన్ యోజన ద్వారా ప్రతి రైతుకు సంవత్సరానికి ?6,000 అందించడం వంటి పథకాలు గ్రామీణ ప్రజల జీవితాలను మెరుగుపరుస్తున్నాయని తెలిపారు. అనంతరం జరిగిన కార్యకర్తల సమావేశంలో, కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలను ప్రజల్లో బలంగా తీసుకెళ్లాలని, బీజేపీ పథకాలపై ప్రజల్లో అవగాహన పెంచాలని కార్యకర్తలకు సూచించారు. కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ చట్ట సవరణ ద్వారా పేద ముస్లిములు మరియు హిందువుల ఆస్తులకు రక్షణ కల్పిస్తుండగా, కాంగ్రెస్ మరియు బిఆర్ఎస్ పార్టీలు ప్రజల విశ్వాసాన్ని ద్రోహం చేస్తున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమానికి గ్రామ అధ్యక్షుడు దిలీప్ అధ్యక్షత వహించగా, మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, కొత్తూరు మండల బీజేపీ జనరల్ సెక్రటరీ గట్టు శివలింగం, సోషల్ మీడియా కన్వీనర్ వరుణ్ గౌడ్, గూడూరు మాజీ గ్రామ అధ్యక్షులు రాఘవేందర్ ముదిరాజ్, రమేష్ గౌడ్, కొత్తూరు మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు మధుసూదన్, బీజేపీ సీనియర్ నాయకులు శ్రీకాంత్ గౌడ్, మల్లాపూర్ బూత్ అధ్యక్షుడు పాండురంగ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాఠకులకు గమనిక:




మీరు ఎదుర్కొంటున్న సమస్యలను వివరణాత్మకంగా మాకు తెలియజేయండి. ప్రభుత్వ అధికారుల మరియు ప్రజల మధ్య వారధిగా నిలిచి, మా ప్రత్యేక విలేకరుల బృందం సంబంధిత అధికారులను సంప్రదించి, పరిష్కారం కోసం కృషి చేస్తుంది.

మమ్మల్ని సంప్రదించడానికి:
ఇమెయిల్: neelagiriexpress@gmail.com
సంప్రదింపు నెంబర్: 9705770909

మీ ప్రతిభావంతమైన భాగస్వామ్యంతో సమాజానికి మంచి మార్పు తీసుకురావడం మా లక్ష్యం.

**మీ గొంతుకకు మేమే వేదిక - నీలగిరి ఎక్స్‌ప్రెస్!**

## అఘాపుర హనుమాన్ దేవాలయంలో ఘనంగా పూజలు

-పాల్గొన్న బీజేపీ రాష్ట్ర నాయకురాలు జూటూరు కీర్తి రెడ్డి...



**నాంపల్లి, ఏప్రిల్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
నాంపల్లి నియోజకవర్గం అఘాపుర డివిజన్ లో హనుమాన్ దేవాలయంలో ఘనంగా పూజలు జరిగాయి. బీజేపీ నాయకులు మహాదేవ్ శ్రీ దేవాలయ అధ్యక్షులు కొల్లూరు పవన్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన హనుమాన్ ర్యాలీ లో బీజేపీ రాష్ట్ర నాయకురాలు జూటూరు కీర్తి రెడ్డి పాల్గొన్నారు.

## వనజీవి ధన్యజీవి

-పద్మశ్రీ వనజీవి రామయ్య మృతి పట్ల సిజిఆర్ అధ్యక్షురాలు లీల లక్ష్మారెడ్డి ప్రగాఢ సంతాపం



**కడ్తాల్,ఏప్రిల్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
మన దేశం ఒక ప్రపంచ ప్రకృతి ప్రేమికుడి కోల్పోయింది వనజీవి మృతి పట్ల సీజర్ వ్యవస్థాపకులు లీల లక్ష్మారెడ్డి సిజిఆర్ బృందం సంతాపం వ్యక్తం చేశారు పర్యావరణ పరిరక్షణే ప్రాణంగా బతికిన పద్మశ్రీ వనజీవి రామయ్య మృతిపట్ల లీల లక్ష్మారెడ్డి విచారం వ్యక్తం చేస్తూ, సంతాపం ప్రకటించారు. వృక్షో రక్షతి రక్షితం అనే నినాదాన్ని తన శరీరంలో భాగం చేసుకుని, కోటికి పైగా మొక్కలను నాటి, ప్రపంచానికి పచ్చదనం ప్రాముఖ్యతను ప్రచారం చేసిన వనజీవి రామయ్య లక్ష్యం మహోన్నతమైనదని అన్నారు. మొక్కల పెంపకం కోసం వనజీవిగా మారిన దర్పల్లి రామయ్య జీవితం రేపటి తరాలకు ఆదర్శనీయమని కొనియాడారు. సిజిఆర్ వేలమంది వనజీవి రామాయలను తయారు చేస్తుందని లీల లక్ష్మారెడ్డి పేర్కొన్నారు పద్మశ్రీ వనజీవి రామయ్య మృతి పట్ల ఎర్త్ సెంటర్ అన్మాస్పల్లి లో పర్యావరణవేత్త తులసి రావు, త్రిపుర ఇండియన్ ఫారెస్ట్ ఆఫీసర్ ప్రసాద్ రావు, ఎర్త్ లీడర్ జ్ఞానేశ్వర్ మొక్క నాటి శ్రద్ధాంజలి ఘటించారు.

# నేను జర్నలిస్టుగా పనిచేశా...!

-సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్వీ రమణ
-"బహుముఖ ప్రజ్ఞాశాలి" విభాగంలో షాద్ నగర్ సీనియర్ జర్నలిస్ట్ ఎండి ఖాజాపాషాకు ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు
-జర్నలిస్ట్ కెపికి అవార్డుతో పాటు నగదు పురస్కారం
- జర్నలిస్టులకు భాషపై పట్టు ముఖ్యం
-ఇతరులకు నష్టం కలిగించే వార్తలను సరిచూసుకోవాలి
-జర్నలిస్టు సంఘాలు ఎక్కువయ్యాయి - విలువలు తగ్గాయి
-ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారంపై ఆవేదన
-విషయ పరిజ్ఞానం లేకుండా వార్తలను ప్రసారం చేయొద్దు
-కన్నుల పండుగగా సాగిన ఉత్తమ జర్నలిస్టు అవార్డులు - 2025 ఉగాది పురస్కారాలు



**విజయవాడ, ఏప్రిల్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
నేను ఒకప్పుడు జర్నలిస్టునే.. మీడియా రంగం గురించి నాకు అనుభవం ఉంది.. మీడియా రంగంలో ఉన్న ఇబ్బందులు ఇతర అంశాల పట్ల అవగాహన ఉందని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్వీ రమణ అన్నారు. శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడ కేంద్రంలో గల తుమ్మలపల్లి కళాక్షేత్రంలో తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 2024- 25 సంవత్సరానికి సంబంధించి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన సుమారు వందమంది జర్నలిస్టులకు 34 విభాగాల్లో ఉత్తమ జర్నలిస్టు ఉగాది అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ సీనియర్ జర్నలిస్టు వార్త దినపత్రిక పాత్రికేయులు ఎండి ఖాజాపాషా (కేపీ)కు బహుముఖ ప్రజ్ఞాశాలి విభాగంలో 2024- 2025వ సంవత్సరానికి గాను ఉగాది ఉత్తమ జర్నలిస్టు పురస్కారాన్ని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి ఎన్వి రమణ చేతులో మీదుగా అందుకున్నారు. శాలువాతో సత్కరించి మెమొంటోతో పాటు నగదు పురస్కారాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్వి రమణ మాట్లాడుతూ.. 1980 దశకంలో తను విజయవాడలో తన డిగ్రీ చదువు పూర్తి చేసుకున్నాక పాత్రికేయునిగా పనిచేశానని గుర్తు చేశారు. ఆరోజుల్లో ఓ పదిమంది పాత్రికేయులు మాత్రమే ఉండేవారని, జర్నలిస్టులు కొంత ఆత్మ విమర్శ చేసుకోవాలని, తను నిర్మొహమాటంగా కొన్ని విషయాలను చెబుతానని ఎన్వి రమణ పేర్కొన్నారు. ఇప్పటి పరిస్థితుల్లో లెక్కపెట్టలేనంతమంది జర్నలిస్టులు అయ్యారని అన్నారు. అప్పుడు ఎలక్ట్రానిక్ మీడియా లేదని ఇప్పుడు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ అదే విధంగా సోషల్ మీడియా ఉన్నాయని పేర్కొన్నారు. జర్నలిస్టులు తక్కువగా ఉన్న సమయంలోనే మీడియా రంగానికి ఎక్కువగా గౌరవం ఉండేదని పేర్కొన్నారు.

నేడు ఎలక్ట్రానిక్ మీడియా సోషల్ మీడియా రావడంతో వాస్తవాలు తెలుసుకోకుండానే వార్తలు బ్రేకింగ్ న్యూస్ ప్రసారం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు తెలుగు భాష పై పట్టు ప్రధానమని అన్నారు. ప్రస్తుత తరుణంలో జర్నలిజం అనేక విమర్శలు ఎదుర్కొంటుందని వాటిని అధిగమించాలని గుర్తు చేశారు. జర్నలిజం విలువలు తగ్గడానికి కారణం అందరిని అన్నారు. జర్నలిస్టుల మధ్య ఐక్యత లేకపోవడం సంఘాలు పెరగడం వీటికి దారితీస్తుందని తన అభిప్రాయాన్ని ఖరాఖండిగా చెప్పారు. అందరూ ఏకతటిపైకి వచ్చి ఒక సంఘాన్ని పెట్టుకొని అందరికీ బాధ్యతగా గుర్తింపు కార్డులు జారీ చేసి సమస్యలపై ముక్తకంఠంతో పోరాడితే సాధించలేనిది అంటూ ఏమీ లేదని ఎన్వి రమణ తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. వార్తలు ఎవరిపైన అయిన రాసేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తమ వార్తల వల్ల ఇతరులకు నష్టం జరుగుతుంది అంటే వారి వివరణ తీసుకోవచ్చని చెప్పారు. ఎవరినైనా ఇంటర్వ్యూ చేసినా, ఇతర విషయాలు రాసినా పూర్తి విషయ పరిజ్ఞానం జర్నలిస్టుకు ఉండాలని సూచించారు. ఉగాది పురస్కారాలను ఉత్తమ జర్నలిస్టులకు అందజేసినందుకు తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం అధ్యక్షులు మేడవరపు రంగనాయకులను తదితర కమిటీని అభినందించారు.

**ఉత్తమ పురస్కారం అందుకోవడం గర్వంగా ఉంది - షాద్ నగర్ సీనియర్ జర్నలిస్ట్ కేపీ**
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో ఉత్తమ జర్నలిస్టులుగా ఎంపికైన వేళ భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్వి రమణ చేతులమీదుగా బహుముఖ ప్రజ్ఞాశాలి ఉత్తమ జర్నలిస్ట్ అవార్డును తీసుకోవడం గర్వకారణంగా ఉందని షాద్ నగర్ సీనియర్ జర్నలిస్ట్ ఎండి ఖాజాపాషా (కేపీ) అన్నారు. న్యాయమూర్తి ఎన్వి రమణ చెప్పిన అనేక విషయాలు ఎంతో గొప్పగా ఉన్నాయని, ఆయన సూచనలు మీడియా రంగానికి అవి ఎంతో మేలు చేసే అంశాలని అన్నారు. ప్రస్తుత తరుణంలో మీడియా రంగం విలువలను ఎంతో చక్కగా ఉదహరించారని పేర్కొన్నారు. ఒక జర్నలిస్టుగా జీవితాన్ని ప్రారంభించి ఆ తర్వాత దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టులో ప్రధాన న్యాయమూర్తిగా సేవలు అందించిన ఎన్వి రమణ మీడియాకు ఒక రోల్ మోడల్ అని అన్నారు. ఈ పురస్కారం అందుకోవడం గర్వంగా ఉందని కె.పి పేర్కొన్నారు. తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం కమిటీకి ధన్యవాదాలు తెలిపారు.

**అవార్డు రాకతో ఆత్మీయ మిత్రుల సన్మానం**
ఉత్తమ జర్నలిస్టు ఉగాది పురస్కారం అందుకున్న జర్నలిస్ట్ కేపీని షాద్ నగర్ మిత్ర బృందం విజయవాడలో ఘనంగా సత్కరించింది. మధురాపురం మాజీ ఎంపీటీసీ భార్గవ్ కుమార్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ సాయి రెడ్డి, మాజీ జర్నలిస్ట్ అక్రమ్, కొత్తపేట ఉస్మాన్, పాటిగడ్డ రాజశేఖర్ రెడ్డి, మధు తదితరులు పూల బొకేతో సన్మానించారు. ఈ సందర్భంగా అవార్డు తీసుకున్నందుకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్వగృహములో సత్యనారాయణ స్వామి వ్రతం పూజ కార్యక్రమం

-సత్యనారాయణ స్వామి వ్రతం తో పాటు హోమం మరియు ప్రత్యేక పూజ కార్యక్రమాలు
-హాజరైన పలువురు జర్నలిస్టులు



**షాద్ నగర్, ఏప్రిల్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్వగృహంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మరియు ఆయన సతీమణి అనురాధ సత్యనారాయణ స్వామి వ్రతాన్ని చేసారు. సత్యనారాయణ స్వామి వ్రతం తో పాటు ప్రత్యేకంగా హోమ కార్యక్రమం నిర్వహించారు. సత్యనారాయణ స్వామి వ్రతమును మరియు హోమ కార్యక్రమాలను కిషన్ నగర్ వేద పాఠశాలకు చెందిన పూజారులు పూర్తి నియమ నిష్ఠలతో, వేదమంత్రోచ్చారణాలతో సంపూర్ణం గావించారు. ఈ కార్యక్రమానికి షాద్ నగర్ పాత్రికేయులైన మోహన్ రెడ్డి, వేణుగోపాల్, శ్రీనివాస్, భాను, విష్ణు, హరీష్, గంతల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## షేక్పేట్ హనుమాన్ దేవాలయంలో రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ పూజలు



**షేక్ పేట్,ఏప్రిల్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
జూబ్లీహిల్స్ నియోజకవర్గం షేక్పేట మండల పరిధిలోని డివిజన్ పరిధిలోని హనుమాన్ దేవాలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా పూజలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు ఎం.అనిల్ కుమార్ యాదవ్ హాజరై పూజలు నిర్వహించారు. షేక్పేట్ డివిజన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డి.సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజా కార్యక్రమంలో మహిళ విభాగం అధ్యక్షురాలు జ్యోతి, శ్రీ రాజు, సిహెచ్ రమేష్, నర్సింగ్, సోనీ, లడ్డు, యువజన విభాగం అధ్యక్షులు రఘు, బాలు, వికాస్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశ కార్యక్రమం

గృహప్రవేశం కార్యక్రమం పాల్గొన్న ఎమ్మెల్యే డా"మురళీ నాయక్, ఉమా మురళి నాయక్ దంపతులు.

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మహబూబాబాద్ మున్సిపల్, బైపాస్ రోడ్డు ప్రాంగణంలో తెలంగాణ జోన్ రైల్వే చీఫ్ ఇంజనీర్ భూక్యా మోతిలాల్ గృహప్రవేశం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి శుభాకాంక్షలు తెలిపిన మహబూబాబాద్ శాసనసభ్యులు డా"మురళీ నాయక్ -మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ డా"ఉమా దంపతులు.వారితో పాటు పట్టణ కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# మాడుగుల సమస్యలపై సీఎం దృష్టికి..

## సీఎం రేవంత్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బట్టు కిషన్‌రెడ్డి





**ఆమనగల్లు, ఏప్రిల్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మాడుగుల మండలంలోని స్థానిక సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లేందుకు ఆ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఆమనగల్లు మాజీ మార్కెట్ చైర్మన్ బట్టు కిషన్ రెడ్డి శనివారం సీఎం శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని సీఎం అధికార నివాసంలో ఆయనను కలిసి శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా మండలంలోని అభివృద్ధి కార్యక్రమాలు, పూర్తికాని పథకాల పురోగతి, ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై సీఎం దృష్టికి తీసుకెళ్లినట్లు బట్టు కిషన్ రెడ్డి వెల్లడించారు. ముఖ్యంగా మాడుగుల మండలానికి మరిన్ని అభివృద్ధి నిధులు కేటాయించాలని, ముఖ్యమైన విభాగాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం సహకరించాలని కోరినట్టు తెలిపారు. ఇది మాత్రమే కాకుండా, తమ సేవలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ నామినేట్ పదవుల్లో తగిన ప్రాధాన్యత ఇవ్వాలన్న అభ్యర్థనను కూడా సీఎం వద్ద వ్యక్తం చేసినట్టు ఆయన చెప్పారు. సీఎం స్పందన సానుకూలంగా ఉందని, త్వరలోనే నిధుల కేటాయింపుపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని బట్టు కిషన్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

# చెట్టు = అమ్మ, చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**
-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.
-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.
-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**
-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.
-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.
చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"
మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# బాగ్ అంబర్పేట్ లో ఘనంగా భాజపా 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...

-పాల్గొన్న సికింద్రాబాద్ పార్లమెంటు నియోజకవర్గం బిజెపి సంయుక్త కన్వీనర్ ఏడెల్లి అజయ్ కుమార్...

**అంబర్ పేట్, ఏప్రిల్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపుమేరకు అంబర్పేట అసెంబ్లీ నియోజకవర్గం, బాగ్ అంబర్పేట్ డివిజన్ లోని పోలింగ్ బూత్ నంబర్ 41 రెడ్ బిల్డింగ్ చౌరస్తాలో శనివారం పార్టీ పతకావిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ పార్లమెంటు నియోజకవర్గం బిజెపి సంయుక్త కన్వీనర్ ఏడెల్లి అజయ్ కుమార్ మాట్లాడుతూ 45 వసంతాలు గడచిన సందర్భంగా పార్టీ ప్రజలకు అత్యంత చేరువై సొంతంగా 19 రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న వాస్తవాలను గుర్తించాలని గడిచిన 10 సంవత్సరాల నుండి ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో పేద ప్రజలకు సేవ చేయడంలో నిమగ్నమై ఎన్నో మహత్తర కార్యక్రమాల్ని రూపొందించడం వాటిని ప్రజల్లోకి చేరువచేసి వారి



భాగస్వామ్యంతో దేశం ఇప్పటికే ఐదవ ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవించిన తరుణంలో రాబోయే కాలానికి యువతరాన్ని మేకిన్ ఇండియా వైపు తీసుకెళ్లి రానున్న కొద్ది రోజుల్లో ప్రపంచంలోనే మూడవ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే రూపకల్పనలో నరేంద్ర మోడీ ప్రభుత్వం నిమగ్నమై ఉందని దీనిని బాహాటంగా ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలు ధ్రువీకరించడమే కాక భారతీయ జిడిపి ప్రపంచ స్థాయిలో ప్రముఖ పాత్ర వహిస్తున్నటువంటి విషయాన్ని గమనిస్తూ ఉన్నారని రాబోయే కొద్ది రోజుల్లో భారతదేశం ప్రపంచానికే మార్గదర్శిగా దిశ నిర్దేశం చేసే విధంగా ప్రపంచ లోనే అన్ని దేశాలకు గురువుగా అవతరించబోతుందని స్మరించుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు నగర బిజెపి అధికార ప్రతినిధి ఇ.ఎస్ .ధనంజయ రాష్ట్ర నాయకులు కెంచే చంద్రశేఖర్, డివిజన్ బిజెపి ప్రధాన కార్యదర్శి ఏడెల్లిభాస్కర్, బీజేవైఎం అధ్యక్షులు ఏడెల్లి బాలు, నగర ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు వంగూరీ సుధాకర్, మస్క మహేష్, రాజు, నర్సింగ్ రావు, విట్టల్, వెంకటేష్, శ్యామ్, కృష్ణ, జె.అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం విషయంలో బీజేపీ తప్పుడు ప్రచారం

-యువ వికాసంపై యువత నుంచి విశేష స్పందన
-ఐఎన్టీయూసీ రంగారెడ్డి అధ్యక్షుడు ఎంగళి ప్రసాద్

**హైదరాబాద్, ఏప్రిల్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కేంద్ర ప్రభుత్వం నుంచి సన్న బియ్యం వస్తే అన్ని రాష్ట్రాలకు ఇవ్వాలి. కానీ ఇవ్వలేకపోతున్న బీజేపీ నేతలు, మేమే ఇస్తున్నామంటూ తప్పుడు ప్రచారంలో మునిగిపోతున్నారు" అని ఐఎన్టీయూసీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎంగళి ప్రసాద్ మండిపడ్డారు. గాంధీ భవన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ – రాష్ట్ర ప్రజలకు రేషన్ షాపుల ద్వారా నాణ్యమైన సన్న బియ్యం అందిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల నెమ్మదిన ఊపిరిగా మారిందన్నారు. ఈ




కార్యక్రమాన్ని చూసి ఓర్వలేక బీజేపీ నేతలు అసత్య ప్రచారానికి తెగబడుతున్నారని ఆరోపించారు. యువ వికాసం పథకంపై రాష్ట్రవ్యాప్తంగా యువత నుంచి విశేష స్పందన లభిస్తోందని చెప్పారు. అర్హులైన యువకులందరూ అప్లై చేస్తుండటం చూస్తే ప్రభుత్వ సంకల్పానికి నిజమైన ఆదరణ తెలుస్తోందన్నారు. ఆరు గ్యారంటీలను అమలు చేస్తూ ప్రతి ఒక్క పథకాన్ని ప్రజల అవసరాలకు అనుగుణంగా రూపుదిద్దుతున్న ప్రభుత్వం త్వరలో వృద్ధులకు రూ.4000 పింఛన్ మంజూరు చేసే శుభవార్త ప్రకటించబోతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఐఎన్టీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎల్కచెను సాయిబాబు, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ దేవాలయంలో "స్వచ్ఛ భారత్" పాల్గొన్న చింతల...



**జూబ్లీహిల్స్, ఏప్రిల్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
భాజపా పిలుపు మేరకు గావ్ ఛలో - బస్తి ఛలో కార్యక్రమంలో భాగంగా జూబ్లీహిల్స్ డివిజన్, దిన్ దయల్ నగర్ బస్తీ పెద్దలతో మరియు స్థానిక ప్రజలతో కలిసి ముచ్చటించి అనంతరం హనుమాన్ దేవాలయంలో "స్వచ్ఛ భారత్" కార్యక్రమంలో భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షులు & ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి శ్రీ.నరేంద్రమోదీ 11 ఏళ్ల పాలనలో మౌలిక వసతుల కల్పనలో దేశంలో అద్భుతంగా పురోగమించింది రోడ్లు, రైల్వేలు, మెట్రో, విమానాశ్రయాలు గణనీయంగా అభివృద్ధి చెందాయి. ఉజ్వలా యోజన,స్వచ్ఛ భారత్, గరీబ్ కళ్యాణ్ యోజన వంటి అనేక సంక్షేమ పథకాలు నిరుపేదల జీవితాల్లో గొప్ప పరివర్తన తీసుకొచ్చాయని చింతల తెలియజేశారు కార్యక్రమంలో ఖైరతాబాద్ అసెంబ్లీ బిజెపి కన్వీనర్ గడ్డం వెంకటస్వామి, జూబ్లీహిల్స్ డివిజన్ బిజెపి అధ్యక్షులు ముద్దంగుల శ్రీనివాస్ మరియు ఇతర బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మండుటెండలో.. మత్తడి



**మహబూబాబాద్,ఏప్రిల్ 12 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
: కురవి మండలం ఒక వైపు ఎండలతో జనం అల్లాడిపోతున్నారు.. మరో వైపు కొన్నిచోట్ల నీళ్లు లేక పంటలు ఎండిపోయే పరిస్థితులు కనిపిస్తున్నాయి. కురవి మండలంలోని రాజోలు సమీపంలోని స్టేషన్ గుండ్రాతిమడుగు గ్రామ శివారులో మున్నేరువాగుపై ఉన్న చెక్‌డ్యామ్ మత్తడిపోస్తూ కనువిందు చేస్తోంది. ఎస్సారెస్పీ కాల్వల ద్వారా వచ్చిన నీటితో మున్నేరువాగు చెక్‌డ్యామ్ అలుగుపోస్తున్నట్లు పలువురు రైతులు తెలిపారు. చెక్‌డ్యామ్ మత్తడిపోస్తుండడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# కల్వకుర్తిలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

-వరంగల్ సభ వాల్పోస్టర్ ని ఆవిష్కరించిన జైపాల్ యాదవ్




**కల్వకుర్తి, ఏప్రిల్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కల్వకుర్తి పట్టణంలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ నివాసంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని వరంగల్ బహిరంగ సభ విజయవంతం చేయాలని సంకల్పించారు. సభ అనంతరం బహిరంగ సభకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి డాక్టర్ విజితా రెడ్డి, వెల్దండ మాజీ ఎంపీపీ పుట్టరామ్ రెడ్డి, ఉపసర్పంచ్ జంగిలి నిరంజన్, జంగిలి యాదగిరి, జోగయ్య తదితరులు పాల్గొన్నారు. సభలో నాయకులు బిఆర్ఎస్ పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, పార్టీ విజయాన్ని మరింత బలపరచడం కోసం చర్చించారు. కార్యక్రమం మొత్తం ఉత్సాహభరితంగా సాగింది, కార్యకర్తల నిబద్ధతను మరింత పెంచేలా మార్గదర్శకాలు అందించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ సర్పంచ్



**మహబూబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నెల్లికుదురు మండలం, లాస్య తండాకు చెందిన గుగులోత్ జగన్ కూతురు శిరీష-నరేష్ ల వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధువరులను ఆశీర్వదించి మాజీ ఎంపీ, జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాలోత్ కవితమ్మ పంపించిన పట్టు వస్త్రాలను అందించిన మునిగలవీడు గ్రామ మాజీ సర్పంచ్, బారస పార్టీ జిల్లా నాయకులు నల్లాని నవీన్ రావు,యూత్ జిల్లా నాయకులు నల్లాని ప్రవీణ్ రావు, గడ్డి సీతారాములు. తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మద్యం అమ్మకాలపై పోలీసుల దాడి,కేసు నమోదు



**మాడుగుల, ఏప్రిల్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మాడుగుల మండల పరిధిలోని ఆవురుపల్లి గ్రామంలో అనుమతులు లేకుండా అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్టు వచ్చిన సమాచారంపై పోలీసులు వెంటనే స్పందించారు. ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మాడుగుల సిబ్బంది, బాలమోని కృష్ణయ్య s/o జంగయ్య ఇంటిపై ప్రత్యేక దాడి నిర్వహించారు. ఈ దాడిలో మొత్తం 18 బీర్ల బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న మద్యం విలువ సుమారుగా రూ.2,925 ఉంటుందని పోలీసులు తెలిపారు. ఈ మేరకు సంబంధిత వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్టు ఇన్స్పెక్టర్ వెల్లడించారు. అక్రమ మద్యం రవాణా, విక్రయంపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# మద్దిమడుగు హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న కల్వకుర్తి ఎమ్మెల్యే



**అమ్రాబాద్, ఏప్రిల్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
అచ్చంపేట నియోజకవర్గంలోని మద్దిమడుగు గ్రామ దేవస్థానంలో హనుమాన్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యేను సాదరంగా ఆహ్వానించి, శాలువాతో ఘనంగా సత్కరించారు. పూజా కార్యక్రమానికి ఆయనతో పాటు పలువురు పార్టీ ప్రతినిధులు, కార్యకర్తలు హాజరయ్యారు. భక్తిపూర్వకంగా నిర్వహించిన ఈ వేడుకలతో ఆలయ పరిసరాలు పుణ్యమయంగా మారాయి.

# అల్వాల్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన సుంకిరెడ్డి




**వెల్దండ, ఏప్రిల్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
సిమ్ముల అల్వాల్ రెడ్డి కుటుంబానికి ఐక్యత ఫౌండేషన్ పరామర్శ వెల్దండ మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన సిమ్ముల అల్వాల్ రెడ్డి కుటుంబాన్ని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ మరియు ట్రాస్ సిఓఓ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి పరామర్శించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సిమ్ముల తిరుపతిరెడ్డి కుమారుడు సిమ్ముల అల్వాల్ రెడ్డి మృతిపట్ల సత్రృజ్ఞాపన చెందుతూ, సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను కలుసుకొని ప్రగాఢ సానుభూతి తెలిపారు. “అల్వాల్ రెడ్డి మరణం మా అందరికీ ఒక పెద్ద లోటు. మీ కుటుంబం ఈ దుఃఖాన్ని అధిగమించి, మనోధైర్యంతో ముందుకు సాగాలని కోరుకుంటున్నాను,” అని సుంకి రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మిర్యాల శ్రీనివాస్ రెడ్డి, పంతులు నాయక్ చంద్రశేఖర్, శ్రీను నాయక్, కొండల్ యాదవ్, రమేష్ నాయక్, దేవిలాల్, లక్ష్మణ్, జయరామ్ తదితరులు పాల్గొన్నారు.


# నల్లగొండ పట్టణంలో వ్యక్తి దారుణ హత్య



**నల్లగొండ ఏప్రిల్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
నల్లగొండ జిల్లా కేంద్రంలో గురువారం రాత్రి దారుణ హత్య జరిగింది. టూ టౌన్ పోలీస్ స్టేషన్ పక్కనే గుర్తుతెలియని దుండగులు వేటకొడవళ్లతో ఓ వ్యక్తిని నరికి చంపేశారు. రామగిరి ప్రాంతంలోని గీతాంజలి కాంప్లెక్స్‌లో సురేశ్ (37) మణికంఠ లేజర్ కలర్ ల్యాబ్‌ను నిర్వహిస్తున్నారు. రాత్రి సమయంలో సురేష్ ల్యాబ్‌లో ఉండగా, గుర్తు తెలియని దుండగులు మాస్కులతో వచ్చి వేట కత్తులతో ఒక్కసారిగా దాడిచేశారు. గుండెలో, మెడపై దారుణంగా నరికారు. తప్పించుకునే ప్రయత్నం చేసినా దుండగులు వదిలిపెట్టలేదు. దీంతో ఘటనా స్థలంలోని ఆయన మృతిచెందారు. కుటుంబ కలహాలా, పాత కక్షలు ఏమైనా ఉన్నాయా.. అనే కోణంలో టూ టౌన్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. సంఘటనా స్థలానికి డీఎస్పీ శివరాం రెడ్డి చేరుకుని వివరాలు సేకరించారు. సీసీటీవీ ఫుటేజీని పరిశీలించారు.

# పాకిస్థాన్‌లో భూకంపం..

**జమ్మూ కశ్మీర్‌లోనూ ప్రకంపనలు**



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పొరుగుదేశం పాకిస్థాన్ లో భూకంపం సంభవించింది. రిక్టరు స్కేలుపై భూకంపం తీవ్రత 5.8గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది. పాక్ రాజధాని ఇస్లామాబాద్ సమీపంలో శనివారం మధ్యాహ్నం 1 గంట (స్థానిక కాలమానం ప్రకారం) సమయంలో భూ ప్రకంపనలు నమోదైనట్లు తెలిపింది.భూమికి 10 కిలోమీటర్ల లోతులో భూకంపం కేంద్రాన్ని గుర్తించినట్లు పేర్కొంది. ఈ భూ ప్రకంపనలతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఇళ్లు, కార్యాలయాల నుంచి బయటకు పరుగులు తీశారు. ప్రాణ, ఆస్తి నష్టానికి సంబంధించిన వివరాలు ఇంకా తెలియరాలేదు. ఈ భూకంపం ధాటికి జమ్మూకశ్మీర్‌లోనూ భూమి కంపించింది.ఇవాళ ఉదయం పసిఫిక్ మహాసముద్రంలోని ద్వీప దేశమైన పపువా న్యూ గునియాలో భారీ భూకంపం సంభవించిన విషయం తెలిసిందే. రిక్టరు స్కేలుపై భూకంపం తీవ్రత 6.2గా నమోదైనట్లు అమెరికా జియోలాజికల్ సర్వే తెలిపింది. కోకోపో పట్టణానికి ఆగ్నేయంగా 115 కిలోమీటర్ల దూరంలో భూకంపం సంభవించినట్లు పేర్కొంది. 72 కిలోమీటర్ల (44 మైళ్ల) లోతులో భూకంపం కేంద్రం ఉన్నట్లు తెలిపింది. ప్రస్తుతం అక్కడ సునామీ హెచ్చరికలు ఏమీ జారీ చేయలేదు.

# కొండారెడ్డిపల్లిలో అభివృద్ధి పనులపై సమీక్ష





**-సన్న బియ్యం పథకం పేదలకు వరం**
**-వ్యవసాయ కమిషన్ సభ్యుడు కె.వీ.యన్.రెడ్డి**





**వంగూర్, ఏప్రిల్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వంగూరు మండల పరిధిలోని ముఖ్యమంత్రి స్వగ్రామం కొండారెడ్డిపల్లిలో శనివారం పలు అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు కె.వీ.యన్. రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంబంధిత శాఖల అధికారులతో కలిసి గ్రామంలో జరుగుతున్న జాతీయ రహదారి నిర్మాణం, అండర్‌డ్రైనేజ్, ఇతర వౌకలిక వసతుల పనులను వారు సమీక్షించారు. పనుల నాణ్యత, వేగం పట్ల అధికారులను చురుగ్గా వ్యవహరించాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించిన సన్న బియ్యం పథకం గురించి గ్రామస్థులకు అవగాహన కల్పించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. తర్వాత, గ్రామంలోని దళిత కుటుంబానికి చెందిన మురళి ఇంటికి చేరుకున్న కమిషన్ సభ్యుడు కె.వీ.యన్.రెడ్డి, కలెక్టర్ బాదావత్ సంతోష్‌లతో కలిసి కుటుంబ సభ్యులతో భోజనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, “పేదల కడుపు నింపే పథకంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సన్న బియ్యం పథకం నిజంగా దేశానికి ఆదర్శంగా నిలుస్తుంది. ఇలాంటి పథకాన్ని ఇప్పటి వరకు ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా ప్రవేశపెట్టలేదు. ఈ ఘనత సీఎం రేవంత్ రెడ్డిదే,” అని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో వేమారెడ్డి బొజ్జ, కృష్ణారెడ్డి, బొజ్జ విష్ణువర్ధన్ రెడ్డి, పర్వతాల తదితరులు పాల్గొన్నారు. గ్రామాభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయం అని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# బెంగాల్లో వక్ఫ చట్టంఅమలు కాదు

**-నిరసనల నేపథ్యంలో సిఎం మమత వెల్లడి**
**-అల్లర్లను అణచడంలో మమత విఫలమయ్యిందన్న బిజెపి**



**కోల్‌కతా, ఏప్రిల్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వక్ఫ్ సవరణ చట్టం పశ్చిమ బెంగాల్‌లో అమలు కాదని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ శనివారం విస్పష్టంగా ప్రకటించారు. రాష్ట్రంలో హింసాత్మక నిరసనల నడుమ మమత ఈ ప్రకటన చేశారు. ఆ చట్టాన్ని కేంద్రం చేసిందని, సమాధానాలను కేంద్రం నుంచే కోరాలని మమత అన్నారు. 'అన్ని మతాల ప్రజలకు నా మనవి, దయచేసి ప్రశాంతంగా ఉండండి, సంయమనంతో వ్యవహరించండి. మతం పేరిట ఎటువంటి మత వ్యతిరేక చర్యలకూ దిగకండి. ప్రతి మానవ ప్రాణం విలువైనది; రాజకీయాల కోసం అల్లర్లను ప్రేరేపించకండి. అల్లర్లను ప్రేరేపించేవారు సమాజానికి హాని చేస్తున్నారని మమత 'ఎక్స్' పోస్ట్‌లో పేర్కొన్నారు. కొత్త చట్టంపై శుక్రవారం నిరసనలు వెల్లువెత్తినప్పుడు మాల్డా, ముర్షిదాబాద్, దక్షిణ 24 పరగణాలు, హుగ్లీ జిల్లాల్లో దౌర్జన్య సంఘటనలు ప్రజ్వరిల్లగా పోలీసు వ్యాన్లతో సహా అనేక వాహనాలకు నిప్పు పెట్టారు, భద్రతా దళాలపై రాళ్లు రువ్వారు, రోడ్లపై అవరోధాలు ఏర్పాటు– చేశారు. అనేక మందిని ఆగ్రహానికి గురి చేసిన ఆ చట్టాన్ని మేము చేయలేదని గుర్తు ఉంచుకోండి. ఆ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం చేసింది. కనుక మీకు కావలసిన సమాధానానికి కేంద్ర ప్రభుత్వాన్నే అడగండి' అని సిఎం అన్నారు. 'ఈ విషయమై మా వైఖరిని మేము స్పష్టం చేశారు. మేము ఆ చట్టాన్ని సమర్థించడం లేదు. మన రాష్ట్రంలో ఆ చట్టం అమలు జరగదు. మరి అల్లర్లు దేని గురించి' అని ఆమె అన్నారు. అల్లర్లను ప్రేరేపించేవారిపై చట్టపరమైన చర్య తీసుకోనున్నట్లు మమత స్పష్టం చేశారు. కొన్ని రాజకీయ పార్టీలు రాజకీయ ప్రయోజనం కోసం మతాన్ని దుర్వినియోగం చేయజూస్తున్నారు. వారి మాటలకు లొంగకండని ఆమె అన్నారు. వక్ఫ్ చట్టం బెంగాల్‌లో అమలు చేయబోమని పునరుద్ఘాటించారు. నిరసనకారులు పెద్దఎత్తున ఆందోళనకు దిగి.. రోడ్లను దిగ్బంధించారు. వారిని ఆపడానికి ప్రయత్నించిన భద్రతా సిబ్బందిపై రాళ్లతో దాడులు చేయగా హింసాత్మక పరిస్థితి నెలకొంది. దీంతో 110 మందికి పైగా నిరసనకారులను అరెస్ట్ చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఇంటర్నెట్ సేవలు నిలిపివేశారు. ఈ నేపథ్యంలో మమత ఎక్స్ వేదికగా స్పందించారు. కాగా శుక్రవారం నుంచి కొనసాగుతోన్న నిరసనలపై భాజపా విమర్శలు గుప్పించింది. ఆందోళనలను అదుపులోకి తీసుకురావడానికి అవసరమయితే కేంద్ర సహాయం తీసుకోవాలని సూచించింది. ఇది నిరసన చర్యగా కనిపించట్లేదని.. సమాజంలోని ఇతర వర్గాలలో గందరగోళాన్ని వ్యాప్తి చేయడానికి కొన్ని అవాంఛనీయ శక్తులు చేస్తున్న ప్రయత్నాలని మండిపడింది.

# శివాజీ చరిత్ర ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి

**-మాతృభూమికిసే చేసేందుకు శివాజీ స్ఫూర్తి రావాలి**
**-కేంద్రహోంమంత్రి అమిత్ షా**



**ముంబై, ఏప్రిల్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఛత్రపతి శివాజీ మహారాజ్ గురించి ప్రతీ భారతీయుడికి బోధించాలని, ప్రతీ తల్లి తన బిడ్డకు చెప్పాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ప్రతీ భారతీయుడికి మాతృభూమికి సేవ చేయడం, సుపరిపాలనలో ఆదర్శవంతమైన మరాఠా సామ్రాజ్య స్థాపకుడి గురించి చెప్పాలని కోరారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి సందర్భంగా శనివారం జరిగిన ఓ కార్యక్రమంలో కేంద్ర మంత్రి షా మాట్లాడుతూ.. శివాజీ మహరాజ్‌ని మహారాష్ట్రకే పరిమితం చేయవద్దని, ఆయన నుంచి దేశం, ప్రపంచం ప్రేరణ పొందుతుందని చెప్పారు. రాజమాత జిజియా బాయి యువ శివాజీ మనసులో మంచి విలువలను నింపారని, స్వరాజ్యం, స్వధర్మం, భాషను పునరుద్ధరించడానికి ఆమె ప్రేరణనిచ్చిందని అమిత్ షా అన్నారు. చిన్నతనంలోనే మొత్తం దేశాన్ని ఏకం చేసి విముక్తి చేయాలనే ఆలోచనను ఆమె శివాజీకి ఇచ్చిందని, జిజౌ మా సాహెబ్ కూడా హిందవి స్వరాజ్యాన్ని స్థాపించడానికి శివాజీ మహారాజ్‌కి ప్రేరణగా నిలిచిందని చెప్పారు. భారతదేశంలో ప్రతీ బిడ్డ కూడా ఛత్రపతి చరిత్రను తెలుసుకోవాలని, వారికి తెలియజేయడం మనందరి బాధ్యత అని చెప్పారు. 12ఏళ్ల బాలుడు సింధు నుండి కన్యాకుమారి వరకు కాషాయ జెండాను ఎగురవేస్తానని ప్రమాణం చేశాడు. నేను చాలా మంది వీరుల జీవిత చరిత్రలను చదివాను, కానీ అజేయమైన సంకల్ప శక్తి, గొప్ప వ్యూహం, ఈ వ్యూహాన్ని విజయవంతం చేయడానికి సమాజంలోని ప్రజలందరినీ ఏకం చేయడం ద్వారా, మరాఠాలు అపజయం లేని సైన్యాన్ని నిర్మించారు. వారు మొఘల్ సామ్రాజ్యాన్ని నాశనం చేశారు. వారి పోరాటం ఫలితంగా దేశం రక్షించబడింది, భాష రక్షించబడింది. స్వాతంత్య్రం తర్వాత, మనం ప్రపంచంలోనే ఉన్నతంగా నిలుస్తున్నాం' అని అమిత్ షా అన్నారు. నేడు హిందవి స్వరాజ్ కోసం బలమైన సంకల్పం ఏర్పడిందని, భారతదేశం స్వాతంత్యం÷–ర వచ్చి 100 ఏళ్లు పూర్తి చేసుకునే సమయానికి ప్రపంచంలోనే తొలిస్థానలో ఉంటామని ఆయన అన్నారు.